లక్ష్మారెడ్డికి మాజీ మంత్రి పరామర్శ

లక్ష్మారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

తిమ్మాజిపేట,సెప్టెంబర్ 15: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతాలక్ష్మారెడి ఇటీవల మృతిచెందారు. దీంతో పలువురు ప్రముఖులు పరామర్శించి సంతాపం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆవంచలోని లక్ష్మారెడ్డి స్వగృహానికి ఆదివారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, గ్యాదరి కిశోర్, చిరుమర్తి లింగయ్య, భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నోముల భగత్, భిక్షమయ్య గౌడ్, రవీంద్రకుమార్, నాయకులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించి శ్వేతా లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

కొల్లాపూర్- శ్రీశైలానికి బస్సు సర్వీస్ ప్రారంభం

కొల్లాపూర్-శ్రీశైలానికి ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, సెప్టెంబర్ 15: కొల్లాపూర్ ఆర్టీసీ డిపో నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. ఇప్పటికే కొల్లాపూర్ ఆర్టీసీ డిపో నుంచి తిరుమల పుణ్యక్షేత్రానికి కొల్లాపూర్ నుంచి బస్సు సర్వీసు నడుస్తున్నది. పర్యాటక కేంద్రంగా ఉన్న కొల్లాపూర్ నుంచి పుణ్యక్షేత్రాలకు భక్తులకు సౌకర్యంగా ఆర్టీస్ బస్సు సర్వీసులను కొల్లాపూర్ నుంచి కొనసాగించడంతో ఈ ప్రాంతం పర్యాటకంగా మరింత అభివృద్ధి జరుగుతుందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. కార్యాక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలి

- ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

బిజినేపల్లి, సెప్టెంబర్ 15: ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పాలెం సుబ్బయ్య విగ్రహం వద్ద ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాగా రక్తదాన శిబిరంలో యువత ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

ధాన్యం తరలింపు టెండర్ల ప్రక్రియ నిలిపివేత

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 15: నాగర్‌కర్నూల్ జిల్లాలో ధాన్యం తరలింపునకు ఈనెల 11వ తేదీన కలెక్టరేట్‌లోని సివిల్ సప్లయ్ కార్యాలయంలో నిర్వహించి టెండర్ల ప్రక్రియ హైకోర్టు ఆదేశాల మేరకు నిలిచిపోయింది. టెండర్లు వేసే క్రమంలో ఓ మహిళను టెండర్ వేయనీయకుండా అడ్డుకోగా.. గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. దీంతో సదరు టెండరుదారు నీరజ ఆసమయంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. దీంతో ధాన్యం రవాణాకు ప్రస్తుతం కొనసాగిన టెండర్ ప్రక్రియను నిలిపి వేయాలని జిల్లా సివిల్‌సప్లయ్ అధికారులను హైకోర్టు మెయిల్ ద్వారా ఆదేశించడంతో రద్దు చేస్తున్నట్లు జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ రాజేందర్ పేర్కొన్నారు. మళ్లీ టెండర్లను ఎప్పుడు నిర్వహిస్తామన్నది తెలియజేస్తామన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ

- పట్టించుకోని అధికారులు

చారకొండ, సెప్టెంబర్ 15: మండల కేంద్రంలోని కల్వకుర్తి-దేవరకొండ రహదారి సమీపంలో మిషన భగీరథ పైపులైన్ దాదాపు నెలరోజుల నుంచి లీకేజీ అవుతున్నది. మర్రిపల్లికి వెళ్లే మిషన్ భగీరథ పైపులైన్ పగిలి నీళ్లు వృథాగా పారుతూ అక్కడే నీటి మడుగులాగా ఏర్పడింది. మిషన్ భగీరథ అధికారులకు చెప్పిన ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పైపులైన్ పూర్తిగా పగిలి నీళ్లు ఇక్కడే వృథాగా పోవడంతో మర్రిపల్లి, మర్రిపల్లితండాలకు వెళ్లే మిషన్ భగీరథ నీళ్లు సరిగా రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ మరమ్మతు చేపట్టి ఆయా గ్రామాలకు తాగునీటి సరఫరా సక్రమంగా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మురికి కూపంగా మారిన పైప్‌లైన్

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఎన్నిక

సమావేశంలో పాల్గొన్న మాలనాయకులు

అచ్చంపేట, సెప్టెంబర్ 15 : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పట్టణంలోని ఉట్ల కోనేరు వద్ద ఆదివాకం జరిగిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు అడ్డుకోవడంతో పాటు రిజర్వేషన్ల శాతం పెంచేందుకు పార్టీలకతీతంగా ఉద్యమించడం పై చర్చించారు. మాలలు పార్టీలకతీతంగా పోరాటానికి కలిసిరావాలని పిలుపునిచ్చారు. సమితి అధ్యక్ష్యుడిగా శ్రీ శైలం, ఉపాధ్యక్షులుగా దివాకర్, శ్రీను, అంత య్య, బాలస్వామి, ప్రధానకార్యదర్శిగా లింగమయ్య, సహాయకార్యదర్శిగా నిరంజన్, శ్రీనివాసులు, శివ, బాలస్వామి, గోరటి శివ, కోశాధికారి రాజేశ్, ప్రచార కార్యదర్శులుగా అనిల్‌కుమార్, రాంకో టి, సాంస్కృతిక కార్యదర్శులుగా గోపాల్, పాండు, సోషల్‌మీడిగా ఇన్‌చార్జీగా ఆంజనేయులు, సభ్యులుగా ప్రభాకర్, వెంకటేశ్, స్వామి, శ్రీను, ఆనంద్, మఖ్య సలహాదారులుగా నాసరయ్య, ఆనంద్, కిన్నెర పాండు, ఆంజనేయులు, జీవన్‌కుమార్, శ్రీనివాసులు, నారాయణ, లింగమయ్య, లక్ష్మీనారాయణను ఎన్నుకున్నారు.

క్రీడాకారులకు పండ్లు పంపిణీ

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 15 : పట్టణంలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో జరుగుతున్న టీచర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పండ్లు పంపిణీ చేసినట్లు క్లబ్ బాధ్యులు కటకం వెంకటరాజు, గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అచ్చంపేటలో జరుగుతున్న టీచర్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో పాల్గొన్న అచ్చంపేట, అమ్రాబాద్, ఉప్పునుంతల, వంగూర్ మండలాల ఉపాధ్యాయ క్రీడాకారులకు క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో అరటి పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

వినాయకా.. వీడ్కోలు

- ఉత్సాహంగా వినాయక నిమజ్జనాలు
- పోటాపోటీగా లడ్డూప్రసాదం వేలంపాట

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 15: జిల్లా కేంద్రంలో ఆదివారం గణపతులను నిమజ్జనం చేశారు. పట్టణంలోని పలు వీధుల్లో వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతులను తొమ్మిదిరోజులపాటు పూజలు చేసి నిమజ్జనానికి తరలించారు. భారీ గణపతుల వద్ద లక్షల్లో వేలం ద్వారా లడ్డూలను దక్కించుకున్నారు. అనంతరం భాజాభజంత్రీల మధ్య ప్రధాన వీధుల్లో ర్యాలీగా చెరువుకు తరలించారు. హౌజింగ్‌బోర్డులోని మైల్‌స్టోన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపయ్య వద్ద లడ్డూను బిజినేపల్లి మండలం నందివడ్డెమాన్‌కు చెందిన నందకిశోర్‌రెడ్డి రూ.2,50, 016కు దక్కించుకున్నారు. అదేవిధంగా వీర శివాజీ యూత్ వద్ద రూ.లక్షా 500, రెబల్స్ యూత్ వద్ద రూ.98వేలకు భక్తులు వేలంపాటలో లడ్డూను దక్కించుకున్నారు. నిమజ్జనానికి తరలిస్తున్న గణపతుల ముందు చిన్నారులు, మహిళలు కోలాటాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మధ్యరాత్రి తర్వాత గణపతులను నాగర్‌కర్నూల్‌లోని నాగసముద్రం, మరికొన్ని గణపతులను నాగనూలు చెరువులో నిమజ్జనం చేశారు.

జిల్లాకేంద్రలో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న నిర్వాహకులు

నిమజ్జనానికి తరలిన వినాయకుడు

కోలాటాలు, బొడ్డెమ్మల మధ్య ఊరేగింపు

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 15: మండలంలోని అప్పాజిపల్లి, మరికల్‌లో ఆదివారం గణేశ్ నిమజ్జనం ఉత్సాహంగా నిర్వహించారు. మండపాల్లో కొలువుదీరి తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథులను అందంగా ఆలంకరించిన వాహనాల్లో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. భాజాలు, పటాసుల మోతల మధ్య యువకుల నృత్యాలు, భజనలు, కోలాటాలు, మహిళల బొడ్డెమ్మల మధ్య ఊరేగించారు. గ్రామాల్లో ప్రధాని వీధులగుండా గణనాథులను ఊరేగిస్తూ.. నిమజ్జనానికి తరలించారు. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఊరేగింపులు అర్ధరాత్రి వరకు కొనసాగాయి.

ఆకట్టుకుంటున్న ఆటాపాటలు

వంగూరు, సెప్టెంబర్ 15: వినాయక చవితిని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొల్పిన గణనాథులకు తొమ్మిదిరోజులుగా ప్రజలు పూజలు నిర్వహిస్తున్నారు. వంగూరు మండల కేంద్రంతో పాటు రంగాపూర్, కొండారెడ్డిపల్లి, పొల్కంపల్లి, డిండిచింతపల్లి, గాజర, కోనాపూర్, తిప్పారెడ్డిపల్లి, ఉల్పరతోపాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద ఆదివారం ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అన్నదానం కార్యక్రమం చేపట్టారు. మండపాల వద్ద భజనలు, బతుకమ్మ ఆట పాటలతో ఆకట్టుకుంటున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సింగోటంలో వరలక్ష్మీవ్రతం

కొల్లాపూర్, సెప్టెంబర్ 15: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వస్తున్నారు. సింగోటంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద ఆదివారం వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. వరలక్ష్మీవ్రతంలో గ్రామంలోని మహిళలు పెద్దసంఖ్యంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు బాలపీరుయాదవ్ ఆధ్వర్యంలో మండపం వద్ద అన్నదానం నిర్వహించారు.

గోదల్ లడ్డూ @రూ.2.10లక్షలు

బల్మూర, సెప్టెంబర్ 15 : మండలంలోని గోదల్‌లో రికార్డు స్థాయిలో రూ.2లక్షల 10వేలతో పీజేఆర్ గ్రూప్ అధినేత పండుగ జగదీశ్వర్‌రెడ్డి వినాయకుడి లడ్డును వేలంలో ఆదివారం దక్కించుకున్నారు. అదేవిధంగా కలశాన్ని గ్రామనికి చెందిన రాజేశ్వర్‌రెడ్డి రూ.37వేలకు వేలం తీసుకున్నారు. కొండనాగులలో గంగాపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద చిన్నంబట్టి లింగం రూ.85వేలు, చిన్నంబట్టి రుద్ర రూ.60వేలు, గంగపుత్ర సంఘం వారు రూ. 57వేలు, మరో లడ్డును వెలుగు దామోదర్ రూ.31వేలకు దక్కించుకున్నారు.

ధారారంలో లడ్డూ వేలం రూ.లక్ష

లింగాల, సెప్టెంబర్ 15 : మండలంలోని ధారారంలో బంజార యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద లడ్డు వేలం రూ.లక్షా వెయ్యి పలికినట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. 9రోజులుగా పూజలందుకున్న గణనాథుడు ఆదివారం నిమజ్జనం చేశారు. లడ్డు వేలం పాటలో శ్రీనివాస్‌రాథోడ్ రూ.లక్షా వెయ్యికి కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో గణనాథుడిని నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలోని ఒకటో వార్డులో ఏర్పాటు చేసిన మండపం వద్ద దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కందనూలులో నిమజ్జనానికి తరలిన గణేశుడు

కొనసాగుతున్న పూజలు

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 15: మండలంలోని సాతాపూర్, పెద్దకొత్తపల్లి, చంద్రకల్, కల్వకోలు తదితర గ్రామాల్లో గణనాథులకు పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గణనాథుల మండపాల వద్ద రాత్రివేళల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపం వద్ద అన్నదానం

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 15: పట్టణంలోని విద్యానగర్ వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి బీజేపీ నాయకులు ఆచారితో పాటు పలువురు నాయకులు అన్నదాన కార్యక్రమానికి హాజరుకాగా వారికి ఉత్సవ మండలి ఘనంగా సత్కరించారు. అనంతరం నాయకులు వినాయకుడికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదానం తర్వాత మండపం వద్ద ఉట్లు, లడ్డూ వేలం నిర్వహించి స్వామి వారిని నిమజ్జనోత్సవానికి తరలించా రు. కార్యక్రమంలో విద్యానగర్ వినాయక మండలి సభ్యులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులు

కొండనాగుల గంగాపుత్ర సంఘం ఆధ్వర్యంలో లడ్డూ వేలం పాట

పెద్దకొత్తపల్లి: వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న నిర్వాహకులు

రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

పెంట్లవెల్లి, సెప్టెంబర్ 15: కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని జటప్రోల్‌లో సీపీఎం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. రైతులందరికీ అగస్టు 15వరకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామని శపథం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి నేటివరకు 50శాతం మంది రైతులకు రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేసి, ఈ వానకాలం రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొద్ది రోజుల కిందట కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20వేల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. మండలంలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఈశ్వర్, మండల నాయకులు హనుమంతు, దశరథం, శ్రీనివాసులు, గోపాల్, తరుణ్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

వెంకన్న ఆలయంలో కలెక్టర్ పూజలు

పూజలు చేస్తున్న కలెక్టర్ సంతోష్

బిజినేపల్లి, సెప్టెంబర్ 15: మండలంలోని వట్టెం అడ్డగట్టుపై వెలిసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కలెక్టర్ బదావత్ సంతోష్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అంతకుముందు ఆలయ పాలక మండలి సభ్యులు కలెక్టర్‌కు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, చంద్రారెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

చారకొండ, సెప్టెంబర్ 15: జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి చారకొండలో గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో ఓవ్యక్తి దుర్మరణం చెందిన ఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. ఎస్సై వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం.. వంగూరు మండల కేంద్రానికి చెందిన నారమోని శ్రీను (40), కొన్ని రోజులుగా నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని కుర్మేడులో కుటుంబ సభ్యులతో నివాసముంటున్నాడు. అతనికి సొంత లారీ ఉండి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 10న లారీ లోడ్ తీసుకొని కర్ణాటకు వెళ్లాడు. తిరిగి నివాసం ఉంటున్న కుర్మేడుకు బైక్‌పై వస్తుండగా చారకొండలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తల పగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య సుశీలతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసట్లు చెప్పారు. పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

గౌడ కులస్తులకు అండగా నిలుస్తాం

వెల్దండ సెప్టెంబర్ 15: ఆపదలో ఉన్న గౌడ కులస్తులకు అండగా నిలిచేందుకు గౌడ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని గౌడ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అల్లాజీగౌడ్ అన్నారు. మండలంలోని పెద్దాపూర్‌లో అనారోగ్యంతో మృతిచెందిన వేమల జంగమ్మ కుటుంబాన్ని వెల్దండ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. గ్రామ గౌడ సంఘం తరపున రూ.5వేలు, మండల గౌడ సంఘం తరపున రూ.5వేల చొప్పున రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

మైసమ్మను దర్శించుకున్న భక్తులు

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 15: మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ అమ్మవారిని ఆదివారం జిల్లా నలుమూలల నుంచి భక్తులు సందర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. ఇటీవల వర్షాల కారణంగా భక్తుల రాక తగ్గింది. ఆదివారం మైసమ్మను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయానికి ఆదాయం పెరిగినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 15: మండలంలోని గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగయ్య కుటుంబసభ్యులను కల్వకుర్తి డివిజన్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాగయ్య కుటుంబ సభ్యులకు అసోసియేషన్ నుంచి అధ్యక్షుడు రంగినేని రవికుమార్ రూ.35500-నగదును అందించి ఓదార్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పురుషోత్తం, అనిల్, లట్టు, జలాల్, వాహెబ్, నందు, రియాజ్, పెద్దనాగయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

వంగూరు, సెప్టెంబర్ 15: మండలంలోని డిండిచింతపల్లిలో డంపు చేసిన ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వెల్దండ మండలం తిమ్మినోనిపల్లికి చెందిన రమేశ్‌రెడ్డి టిప్పర్ ద్వారా ఆదివారం తెల్లవారుజామున ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఇబ్రహీం తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

కన్వర్జన్ ఉద్యోగులుగా గుర్తించాలి

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 15 : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్డిజన్ కార్మికులను కన్వర్జన్ ఉద్యోగులుగా గుర్తిస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిందని, ఇచ్చిన మాటను నెరవేర్చాలని టీజీఎస్‌పీడీసీఎల్ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని హాజీపూర్ సబ్‌స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదినెలలు గడుస్తున్నా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం నూతన జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుగా ఎస్.మల్లేశ్, గౌరవ అధ్యక్షుడిగా ఆంజనేయులు, అధ్యక్షుడిగా ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్య, కోశాధికారిగా వెంకట్రాం నాయక్, కార్యదర్శులుగా రాజు, జగదీశ్, షఖీల్ పాషా, దేవేందర్, లింగం, మల్లయ్య, కరీం, శ్రీను, సంతోష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆందోళన చేస్తున్న విద్యుత్ కార్మికులు

మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలు

కల్వకుర్తి, సెప్టెంబర్ 15: మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్న భక్త మండళ్లకు మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వెండి వినాయకులను ప్రోత్సాహకాలుగా అందజేశారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడుకుందామనే నినాదంతో మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తిలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. మానవతా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమ్యసౌజన్య వినాయక వెండి విగ్రహాలను ప్రోత్సాహకంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మట్టి గణపయ్యలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించిన వారికి వెండి వినాయకులను పంపిణీ చేశామని, ప్రజలందుకు ఏకథాటిపైకి వచ్చి మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించాలని డాక్టర్ రమ్యా కోరారు.

వెండి ప్రతిమను బహూకరిస్తున్న చైర్మన్ రమ్యసౌజన్య

దస్తావేజు లేఖరుల సంఘం జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 15: దస్తావేజు లేఖరుల సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దస్తావేజు లేఖరుల సంఘం సమావేశం నిర్వహించగా.. రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జహంగీర్, వెంకటయ్య, ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా పార్థసారథి, ఉపాధ్యక్షుడిగా హరికృష్ణ, ఆర్. మధు, జనరల్ సెక్రటరీగా ఎండీ అన్వర్, జాయింట్ సెక్రటరీగా కృష్ణ, పరశురాములు, భరత్, హఫీజ్, ట్రెజరర్‌గా రఘు, సభ్యులుగా ఆంజనేయులుగౌడ్, సురేందర్‌రావు, మౌలానా ఎన్నికయ్యారు. దస్తావేజు లేఖరుల వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు ప్రభుత్వం లైసెన్స్‌లు ఇచ్చేందుకు కృషి చేస్తామని రాష్ట్ర నాయకులు తెలిపారు.

నూతనంగా ఎన్నికైన సభ్యులు

ఘనంగా పెద్దమ్మ బోనాలు

చారకొండ, సెప్టెంబర్ 15: మండలంలోని జూపల్లిలో యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మతల్లికి బోనాలు, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, కార్యదర్శి సుల్తాన్, నాయకులు వెంకటయ్యయాదవ్, మల్లయ్య, బిక్షపతి, రామస్వామి, జంగయ్య, సాయిలు మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

అమ్రాబాద్, సెప్టెంబర్ 15 : మండలకేంద్రంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాములు, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, కోశాధికారిగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, కార్యదర్శిగా మల్లేశ్, గౌరవ అధ్యక్షుడిగా మల్లయ్య, శంకరయ్య మొత్తం 20మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ నిర్మాణానికి రూ.5,116 చందా అందించే దాతల పేరు అలయ శిలాఫలకంపై ముద్రించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దనారయ్య, శ్రీనివాసులు, నాగరాజు, నరసింహా, యుగంధర్, సైదులు, రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

జూపల్లిలో బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు